బిజెపివి దిగజారుడు రాజకీయాలు

రాష్ట్రపతితో అన్నీ అవాస్తవాలే చెప్పించారు

సోనియా గాంధీ వ్యాఖ్యల వక్రీకరణ : మంత్రి సీతక్క

మన తెలంగాణ/ హైదరాబాద్: భారతీయ జ నతా పార్టీ (బిజెపి) దిగజారుడు రాజకీయాలు చేస్తోందని పంచాయతీ రాజ్, గ్రామీణాభి వృద్ధి శాఖ మంత్రి సీతక్క మండిపడ్డారు. కాం గ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత సోనియా గాంధీ వ్యాఖ్యలను బీజేపీ వక్రీకరించిందని తెలి పారు. అసలు సమస్యలను పక్కదారి పట్టిం చేలా లేని పోని వివాదాలు సృష్టిండం బీజేపీకి వెన్నతో పెట్టిన విద్య అని దు య్యబట్టారు. మంత్రి సీతక్క శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రా ష్ట్రపతి ప్రసంగంలో అన్నీ అవాస్తవాలనే కేంద్ర ప్రభుత్వం చేర్చిందని సీతక్క విమర్శించారు. సామాన్యులను పూర్తిగా రాష్ట్రపతి ప్రసంగం విస్మరించింద ని, నిరుద్యోగ సమస్య, ఆర్థిక రంగ ఒడిదుడుకులను రాష్ట్రపతి ప్రసంగంలో కనిపించలేదన్న విషయాన్ని కప్పిపుచ్చేందుకే సోనియా గాంధీ వ్యాఖ్యలపై వివాదం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఆదివాసీ రాష్ట్రపతిని అవమానాల పాలు చేసేలా నరేంద్రమోడి నేతృత్వంలోని బీజేపీ వ్యవహరించిందని గుర్తు చేశారు. నూతన పార్లమెంటు భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆహ్వానించకుండా బీజేపీ తన కురుచ బుద్ధిని ప్రదర్శించిందని విమర్శించారు. ఆయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని ఎందుకు ఆహ్వానించలేదని ప్రశ్నించారు. ఆదివాసీలకు అడుగడునా అన్యాయం చేసి, ఇప్పుడు రాష్ట్రపతి అంశాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. అటవీ హక్కు చట్టాన్ని నీరుగార్చి, ఏజెన్సీ ప్రాంతాల్లో ఇష్టారీతిన మైనింగ్‌కు అనుమతులిస్తూ, పెసా చట్టాన్ని తుంగలో తొక్కిన బీజేపీ ఆదివాసీల గౌరవం గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసీల ప్రాయోజనాలు కాదని, ఆదానీకి వంత పాడే బీజేపీ రాష్ట్రపతి పదవిని అడ్డుపెట్టుకుని దిగజారుడు రాజకీయాలు చేస్తోందని మంత్రి సీతక్క విమర్శించారు.

ఉస్మానియా ఆస్పత్రి అంటే ఓ బ్రాండ్

● వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్య ● గోషామహల్‌లో ఉస్మానియా కొత్త ఆస్పత్రికి సిఎంతో కలిసి శంకుస్థాపన

- 2 వేల పడకల సామర్థ్యం, 14 అంతస్తులతో నిర్మాణం
- రూ.2700 కోట్ల వ్యయంతో రెండేళ్లలో పూర్తి చేయడం లక్ష్యం
- రోజుకు ఐదువేల మందికి ఓ.పి విభాగంలో చికిత్స
- మంత్రి రాజనర్సింహ వెల్లడి

మనతెలంగాణ/హైదరాబాద్: నూతనంగా నిర్మించనున్న ఉస్మానియా ఆస్పత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా గోషామహల్‌లో కొత్త ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణానికి సిఎం రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కే.కేశవరావు, మేయర్ గద్వాల విజయలక్ష్మి , ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ,రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు. 2వేల పడకల సామర్థ్యంతో మొత్తం 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన ఆసుపత్రిని నిర్మించనున్నారు. 26 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించను న్న ఈ నూతన ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రులను తలదన్నేలా నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రూ.2400 కోట్లతో 14 అంతస్తుల్లో ఆస్పత్రి భవన నిర్మాణం జరుగనుంది. కొత్త ఆస్పత్రిలో రోబోటిక్ సర్జరీలు చేసేలా సౌకర్యాలు కల్పించనున్నారు.

ఉస్మానియా పురాతన భవనం శిథిలావస్థకు చేరింది : మంత్రి రాజనర్సింహ

వందేండ్లుగా పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఘన చరిత్ర ఉస్మానియా హాస్పిటల్ సొంతం అని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. వైద్య విద్యకు కూడా ఉస్మానియా ఓ బ్రాండ్ అని పేర్కొన్నారు. ఉస్మానియా నూతన ఆస్పత్రి శంకుస్థాపన సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహా మీడియాతో మాట్లాడారు. ఉస్మానియా డాక్టర్లు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారని అన్నారు. చర్లపల్లికో, మరో ప్రాంతానికో హాస్పిటల్‌ను తీసుకెళ్లాలని కొంత మంది ప్రతిపాదించారని, కానీ 1919 నుంచి వందేండ్లకుపైగా ఇక్కడి ప్రజలకు ఉస్మానియాతో అనుబంధం ఉందని, అందుకే ఈ ప్రాంతంలోనే హాస్పిటల్ పెట్టాలని సిఎం నిర్ణయించారని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఉస్మానియా ఆస్పత్రితో ఉన్న అనుబంధాన్ని దృష్టిలో పెట్టుకుని.. ఉస్మానియాకు దగ్గరగా ఉన్న గోషామహల్ స్థలాన్ని హాస్పిటల్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి ఎంపిక చేశారని తెలిపారు. 26 ఎకరాల 30 గుంటల విశాలమైన ప్రాంగణంలో, 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఉస్మానియా కొత్త హాస్పిటల్‌ను నిర్మిస్తున్నామని వివరించారు. ప్రస్తుతం ఉస్మానియా ఆస్పత్రిలో 1168 పడకలు ఉన్నాయని, కొత్త ఉ స్మానియాలో 2 వేల బెడ్లు అందుబాటులో ఉంటాయని, ఇందులో 500 బెడ్ల కెపాసిటీతో ఐసియు వస్తుందని అన్నారు. ప్రస్తుత ఉస్మానియాలో 22 డిపార్ట్‌మెంట్లు ఉండగా, కొత్త హాస్పిటల్‌లో అదనంగా మరో 8 డిపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.సుమారు 41 ఆపరేషన్ థియేటర్లు నయా ఉస్మానియాలో అందుబాటులోకి తీసుకొస్తున్నామని, హాస్పిటల్ ప్రాంగణంలోనే డెంటల్, నర్సింగ్, ఫిజియోథెరపీ కాలేజీలు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులకు, ఫాకల్టీకి అధునాతన వసతులతో కూడిన హాస్టల్ సదుపాయం, 750 సీట్ల సామర్థ్యంతో ఆడిటోరియం, క్రీడా ప్రాంగణాలు ఉంటాయని, పేషెంట్ల అటెండర్ల కోసం ధర్మశాల నిర్మిస్తున్నామని తెలిపారు. గోషామహల్ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకునే బాధ్యత ప్రభుత్వానిది అని, ఫైర్ స్టేషన్, విద్యుత్ సబ్ స్టేషన్, పోలీస్ అవుట్ పోస్ట్ వంటివి హాస్పిటల్ ప్రాంగణంలో ఉంటాయన్నారు. రూ.2700 కోట్లతో ని ర్మించే, ఈ కొత్త ఆస్పత్రిని రెండేండ్లలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. హాస్పిటల్ ప్రారంభమయ్యాక, వ్యాపారాలు పెరుగుతాయన్నారు.

యూనియన్ బ్యాంక్ Union Bank of India

అసెట్ రికవరీ బ్రాంచ్
నం. 249/3ఆర్‌టి, 1వ అంతస్తు, ఎస్.ఆర్. నగర్, మెయిన్ రోడ్డు, హైదరాబాద్, తెలంగాణ - 500038.

అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందలి రూల్ 6(2)/ 8(6)

దిగువ వారికి : రుణగ్రహీత: సరస్వతి ఇంజినీరింగ్ వర్క్స్ ప్రొప్రైటర్: శ్రీమతి బుద్ధ శోభ భవన శ్రీ భర్త వంశీ కృష్ణ బుద్ధ, డి.నెం:20-6-39/1, కొత్తూరు, బొంకల్ రోడ్, ధర్మతాలాపురం, ఖమ్మం జిల్లా, తెలంగాణ-507003. **యజమాని:** శ్రీమతి బుద్ధ శోభా భవన శ్రీ భర్త వంశీ కృష్ణ బుద్ధ, డి.నెం.20-6-39/1, కొత్తూరు, బొంకల్ రోడ్, దంసలాపురం, ఖమ్మం జిల్లా. డి.ఎస్.-507003. **హామీదారు:** శ్రీమతి బుద్ధ సరస్వతి భర్త బుద్ధ కనకయ్య, భర్త వంశీ కృష్ణ బుద్ధ, డి.నెం:20-6-39/1, కొత్తూరు, బొంకల్ రోడ్, ధర్మతాలాపురం, ఖమ్మం జిల్లా, తెలంగాణ-507003.
సర్/మేడమ్
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు శ్రీమతి బుద్ధ సరస్వతి, వరలక్ష్మీ సామిల్, మరియు మెసర్స్ సరస్వతి ఇంజినీరింగ్ వర్క్స్ యొక్క హామీదారు కు చెందిన ఆస్తి అమ్మకము.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్, నం. 249/3ఆర్‌టి, 1వ అంతస్తు, మెయిన్ రోడ్డు, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్-500038, తెలంగాణ యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్ తేది: 01.08.2023 తో డిమాండ్ నోటీస్ జారీ చేసి నిర్ణీత గడువులోగా బకాయిలను తిరిగి చెల్లించమని కోరడమైనది, కానీ నిర్ణీత సమయంలోగా సదరు నోటీసులో తెలిపిన మొత్తమును చెల్లించుటలో మీరు విఫలమైనందున అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8కితో చదవబడుతూ చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను **తేది: 03.10.2023న** స్వాధీనం చేసుకోవడమైనది.
సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు చెందిన బకాయిలు చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.
ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తము అనగా **తేది 31.12.2024 నాటికి రూ. 53,68,122.31 (రూపాయలు యాభై మూడు లక్షల అరవై ఎనిమిది వేల నూట ఇరవై రెండు మరియు పైసలు ముప్పై ఒక్కటి మాత్రమే)** తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్ణీత గడువు లోగా మీ ఆస్తిని విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరు.
ఆస్తి షెడ్యూల్: శ్రీమతి బుద్ధ సరస్వతి కి చెందిఉండి, తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం, వల్లబి గ్రామపంచాయతి పరిధిలు మరియు గ్రామం, ముదిగొండ-వల్లబి మెయిన్ రోడ్, అనుకొని ముత్యాలమ్మ గుడి దగ్గర ఇ.నం. 1-76/1/ఎ, తో ఏసి షీట్‌తో రూఫ్ ఒపెన్ షెడ్‌తో ఫ్లాట్ నం. 01, సర్వే నం. 525/1, వద్ద 773.00 చ.గ.లు లేదా 646.32 చ.మీ.ల విస్తీర్ణం, వాణిజ్యాసహిత నివాసిత ఖాళీ సైట్ **సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 4699/2021 ప్రకారం. సరిహద్దులు: ఉత్తరం:** వల్లబి నుండి ముదిగొండ నుండి వల్లబి-కెఎంఎం ఆర్&బి రోడ్డు, **దక్షిణం:** ఇతరుల ఖాళీ ప్రదేశం, **తూర్పు:** 9-0" వెడల్పు రోడ్డు, **పడమర:** క్రాప్ కెనాల్. (కాలువ వాడుకలో లేదు). **సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 4699/2021,** తేది 08.04.2021, ఎస్‌ఆర్‌ఓ ఖమ్మం రూరల్ వద్ద రిజిస్ట్రార్ చేయబడినది. గూగుల్ కోఆర్డినెట్స్ 17.014616,80.116506

తేది: 27.01.2025
ప్రదేశం: హైదరాబాద్
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నీళ్లపై సిఎం నీచ రాజకీయాలు

● ఆయనొక మిస్‌గైడెడ్ మిస్సైల్ ● 'నీళ్లు -నిజాలు' రౌండ్ టేబుల్ సమావేశంలో బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ధ్వజం

మనతెలంగాణ/హైదరాబాద్ : నీళ్ల విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నీచ రాజకీయం చేస్తున్నదని బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత విరుచుకుపడ్డారు. కెసిఆర్‌పై అక్కసుతో కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేయడమే కాకుండా రైతులకు నీళ్లు ఇవ్వకుండా పొలాలను ఎండబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బురదరాజకీయానికి గోదావరి వరదను కూడా తట్టుకొని మేడిగడ్డ బ్యారేజీ మేరునగధీరుడిలా నిలబడిందని అన్నారు. 'తెలంగాణ జలవనరులు, ప్రాజెక్టలపై నీళ్లు నిజాలు' అనే అంశంపై తెలంగాణ జాగృతి సంస్థ శుక్రవాం నాడు సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేండ్ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. సమావేశంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితతో పాటు మేధావులు, విశ్రాంత ఇంజనీర్లు పాల్గొన్నారు. అనంతరం పలు తీర్మానాలు ఆమోదించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి కవిత మాట్లాడుతూ... కెసిఆర్ పూర్తి చేసిన ప్రధాన ప్రాజెక్టుల్లో మిగిలి ఉన్న చిన్న చిన్న పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

మన జలాలను తరలిస్తున్న ఆంధ్రా పాలకులు మనకు శత్రువులు

వైఎస్‌ఆర్ ప్రారంభించిన ఆరోగ్య శ్రీని కెసిఆర్ కొనసాగించారని, కాంగ్రెస్ ప్రారంభించిన ఉపాధి హామీ పథకాన్ని బిజెపి కొనసాగిస్తోందని తెలిపారు. అదే తరహాలో కెసిఆర్ ప్రారంభించిన పనులను సిఎం రేవంత్ రెడ్డి కొనసాగించాలని ఎంఎల్‌సి కవిత డిమాండ్ చేశారు. సిఎం రేవంత్ రెడ్డి మిస్ గైడెడ్ మిస్సైల్ లా పనిచేస్తున్నారని మండిపడ్డారు. కెసిఆర్ శత్రువు అని రేవంత్‌రెడ్డి అనుకుంటున్నారు.. కానీ మ న జలాలను తరలిస్తున్న ఆంధ్రా పాలకులు మన శత్రువులని ఆయన గమనించాలని వ్యాఖ్యానించారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేసుకొని 15 లక్షల ఎకరాలకు నీళ్లించుకోవడం జరిగిందని, కేవలం చెరువులను బా గు చేసుకోవడం వల్ల 9.6 టీఎంసీల నీటిని ఒడిసి పట్టుకున్నామని ఎంఎల్‌సి కవిత అన్నారు. అందుకు సాక్ష్యం తెలంగాణ ఏర్పడే సమయానికి 68 లక్షల టన్నుల వరి పండితే... 2022 23 నాటికి కోటి 68 లక్షల టన్నుల ధాన్యం పండిందని, వరి పండించే రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానానికి ఎదిగిందని స్పష్టం చేశారు. ఇన్ని చేసినా పదేళ్లలో ఏమి జరగలేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. రౌండ్ టేండ్ సమావేశంలో మాజీ కార్పోరేషన్ చైర్మన్ వీ ప్రకాశ్, సాగునీటి శాఖ మాజీ ఎఎస్‌డి, విశ్రాంత ఇంజనీర్ శ్రీధర్ రావు దేశ్‌పాండే, బిఆర్‌ఎస్ నాయకుడు పల్లె రవి కుమార్ గౌడ్, రిటైర్డ్ సిఇ ఖగేందర్, తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్స్ ఫోరం మాజీ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, తెలంగాణ ఇంజనీర్స్ జేఏసీ కార్యదర్శి వెంకటేశం, అంతర్ రాష్ట్ర వ్యవహారాల మాజీ ప్రభుత్వ సలహాదారు టంకశాల అశోక్, ఫ్లోరోసిస్ విమోచన సమితి నాయకులు కంచుకట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి వేడుకలకు రండి

మాజీ ఎంపి సంతోష్ కుమార్‌కు 'ఈషా' ఆహ్వానం

మన తెలంగాణ/హైదరాబాద్ : ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే మహాశివరాత్రి వేడుకలకు మాజీ ఎంపీ సంతోష్ కుమార్‌కు ఈషా ఫౌండేష న్ నుంచి ఆహ్వానం అందింది. పవిత్రమైన వెల్లియంగిరి పర్వతాల పాదాల వద్ద ఆదియోగి సమక్షంలో నిర్వహించబోయే మహాశివరాత్రి వేడుక ల్లో పాల్గొనాల్సిందిగా సంతోష్ కుమార్‌ను ఈషా ఫౌండేషన్ తరఫున సద్గురు జగ్గీ వాసుదేవ్ ఆహ్వానించారు. ఈషా ఫౌండేషన్ తనను మహాశివరా త్రి వేడుకలలో పాల్గొనే అవకాశం కల్పించడం త నకు దక్కిన గౌరవంగా భావిస్తోన్నట్టు సంతోష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఎప్పటి నుంచో ఆదియోగి సన్నిధిలో మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొనేందుకు ఎదురుచూస్తున్నాని, ఈ సారి ఆ మహదవకాశం దక్కిందని ఈ సందర్భంగా సద్గు రు జగ్గీ వాసుదేవ్‌కు సంతోష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

కెనరా బ్యాంక్ Canara Bank Syndicate

ఖమ్మం బ్రాంచ్ (0775)
1-7-70, మధు కాంప్లెక్స్,
ఖమ్మం, తెలంగాణ - 507003.

స్వాధీనతా ప్రకటన (సెక్షన్ 13(4)) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయదమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ 2002 యొక్క 54) (ఇకముందు "చట్టము"గా వ్యవహరించబడును) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **కెనరా బ్యాంక్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు **తేది: 21.11.2024** తో జారీ చేసిన **డిమాండ్ నోటీసు** ప్రకారము (ప్రతికా ప్రకటన తేది: 30.11.2024న మన తెలంగాణ మరియు సౌత్ ఇండియన్ టైమ్స్‌లో ప్రచురించబడినది) వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత/హామీదారులు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్‌లోని రూల్ 8 & 9 తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతడు/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని **30.01.2025న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించదమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే **కెనరా బ్యాంక్** వారికి చెందవలసిన బకాయి మొత్తం ప్లస్ దానిపై వడ్డీ, ఛార్జీలు మరియు ఇతర వ్యయాల క్రింద వర్తించును.
సదరు చట్టములోని సెక్షన్ 13(8)లోని సదుపాయముల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు ఇదియే సరియైన సమయమని భావించమని రుణగ్రహీతలను కోరడమైనది.

1 **రుణగ్రహీత పేరు : శ్రీ ఆరుద్ర నాగేశ్వర్ రావు, తండ్రి. నరసింహారావు,** ఇం.నెం. 4-101, బల్లేపల్లి, రామాలయం దగ్గర, ఖమ్మం జిల్లా, తెలంగాణ - 507002.
రావల్సిన బకాయి మొత్తం : రూ. 26,36,012.61 మరియు దానిపై వడ్డీ.
స్థిరాస్తి వివరణ : ఖమ్మం, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వెలుగుమట్ల రెవెన్యూ గ్రామంలోని సర్వే నెం.156/ఎ లో 39-00 చ.గ.ల విస్తీర్ణం గల భూమి అవిభాజ్యవాటాతో పాటు జిఆర్‌ఆర్- శ్రీనివాసంలో గోదావరి బ్లాక్‌లో కామన్ ఏరియాతో కలిపి 798 చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో 4వ అంతస్తు, ఫ్లాట్ నెం.503 కలిగియున్న ఆర్‌సిసి రూఫ్ ఫ్రేమ్డ్ స్ట్రక్చర్ యావత్తు. **సరిహద్దులు : ఉత్తరం :** కారిడార్, **దక్షిణం :** ఖాళీ ప్రదేశం, **తూర్పు :** ఫ్లాట్ నెం. 502, **పడమర :** ఖాళీ ప్రదేశం.

2 **రుణగ్రహీత పేరు : శ్రీ ఎం. శివ శంకర్ రెడ్డి, తండ్రి. రామ సుబ్బా రెడ్డి,** ఇం.నెం. 10-68, వర్రక సంఘం రోడ్, సాయి హాస్పిటల్, గార్ల, ఖమ్మం, తెలంగాణ - 507210. మరియు **ఎం. కార్తీ రెడ్డి, తండ్రి. శివ శంకర రెడ్డి,** ఇం.నెం.10-68, వర్రక సంఘం రోడ్ సాయి హాస్పిటల్, గార్ల, ఖమ్మం - 507210.
రావల్సిన బకాయి మొత్తం : రూ. 35,13,656.28 మరియు దానిపై వడ్డీ.
స్థిరాస్తి వివరణ : ఖమ్మం జిల్లా, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వెలుగుమట్ల రెవెన్యూ గ్రామంలోని సర్వే నెం.156/ఎలో జిఆర్‌ఆర్- శ్రీనివాసంలో గోదావరి బ్లాక్‌లో 1102-00 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో 1వ అంతస్తులోని ఫ్లాట్ నెం.101 యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం :** కారిడార్, **తూర్పు :** ఖాళీ ప్రదేశం, **పడమర :** ఖాళీ ప్రదేశం.

3 **రుణగ్రహీత పేరు : శ్రీమతి నరేంద్రుల రేణుక భర్త ఉపేందర్ రావు,** ఇం.నెం 5-11-23, కూలీ లేన్, కొత్తగూడెం, తెలంగాణ-507101. **శ్రీ నరేంద్రుల ఉపేందర్ రావు, తండ్రి వీరభద్రం,** ఇం.నెం. 5-11, కూలీ లేన్, కొత్తగూడెం-507101. **పడకంటి సునంద, భర్త కిరణ్ కుమార్,** ఇం.నెం. 2-2-1130/11/ఎ, ఇందిరా నగర్, న్యూ నల్లకుంట, ముషీరాబాద్, హైదరాబాద్-500044.
రావల్సిన బకాయి మొత్తం : రూ. 20,66,146.76 మరియు దానిపై వడ్డీ.
స్థిరాస్తి వివరణ : ఖమ్మం జిల్లా, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వెలుగుమట్ల రెవెన్యూ గ్రామం, జిఆర్‌ఆర్ శ్రీనివాసం పశ్చిమ బ్లాక్, 2వ అంతస్తు, ఫ్లాట్ నెం.304, సర్వే నెం.156/ఎ యావత్తు. **సరిహద్దులు : ఉత్తరం :** కారిడార్, **దక్షిణం :** ఖాళీ ప్రదేశం, **తూర్పు :** కారిడార్ మరియు ఖాళీ ప్రదేశం, **పడమర :** ఫ్లాట్ నెం.305.

4 **రుణగ్రహీత పేరు : శ్రీ తూర్పాటి పెద్ద మల్లయ్య, తండ్రి వీరయ్య,** ఇ.నం. 12-120-5, సాయినగర్ రోడ్, తొర్రూర్, రాయపర్తి, తెలంగాణ - 506163. **తూర్పాటి అంజనమ్మ, భర్త పెద్ద మల్లయ్య,** ఇ.నం. 12-120-5, సాయినగర్ రోడ్, తొర్రూర్, తెలంగాణ - 506163.
రావల్సిన బకాయి మొత్తం : రూ. 31,70,876.51 మరియు దానిపై వడ్డీ.
స్థిరాస్తి వివరణ: ఖమ్మం, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధుల నందు వెలుగుమట్ల రెవెన్యూ గ్రామం యొక్క సర్వే నం. 156/ఎ యొక్క మొత్తం నుండి 39-00 చ.గ.ల విస్తీర్ణం గల భూమి యొక్క అవిభాజ్యవాటాతోపాటుగా జిఆర్‌ఆర్-శ్రీనివాసం నందు గల పశ్చిమ బ్లాక్ నందు కామన్ ఏరియా కలిపి 1102 చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో 3వ అంతస్తులో గల ఫ్లాట్ నం. 401కు చెందిన ఆర్‌సిసి రూఫ్ ఫ్రేమ్డ్ స్ట్రక్చర్ యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** కారిడార్, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** ఖాళీ ప్రదేశం

5 **రుణగ్రహీత పేరు : శ్రీ రేబెల్లి గీత, భర్త శివకుమార్,** ఇం.నెం.12-120-5, సిసి రోడ్, శ్రీ నగర్ కాలనీ, తొర్రూర్, తెలంగాణ - 506163. **తూర్పాటి పెద్దమల్లయ్య తండ్రి. వీరయ్య,** ఇం.నెం. 12-120-5, సాయి నగర్ రోడ్, తొర్రూర్, తెలంగాణ-506163.
రావల్సిన బకాయి మొత్తం : రూ. 26,38,455.66 మరియు దానిపై వడ్డీ.
స్థిరాస్తి వివరణ : ఖమ్మం జిల్లా, వెలుగుమట్ల రెవెన్యూ గ్రామం వద్ద సర్వే నెం.156/ఎ, 904 చ.అ.ల విస్తీర్ణంతో గల పశ్చిమ బ్లాక్-బి, 1వ అంతస్తులో సగం పూర్తయిన నివాస ఫ్లాట్ నెం.207, యావత్తు. **సరిహద్దులు : ఉత్తరం :** కారిడార్, **దక్షిణం :** ఖాళీ ప్రదేశం, **తూర్పు :** ఫ్లాట్ నెం.206, **పడమర :** ఖాళీ ప్రదేశం.

6 **రుణగ్రహీత పేరు : శ్రీ శ్రీనివాస్ బెజగం (రుణగ్రహీత),** తండ్రి సోమయ్య, ఇ.నం. 3-23-2, తొర్రూర్, సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు సమీపాన, చిన్నవంగర, కొడకండ్ల, తెలంగాణ - 506317. **శ్రీదేవి బెజగం (హామీదారు),** ఇ.నం. 3-23-2, తొర్రూర్, సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు సమీపాన, చిన్నవంగర, కొడకండ్ల, తెలంగాణ - 506317.
రావల్సిన బకాయి మొత్తం : రూ. 21,01,846.26 మరియు దానిపై వడ్డీ.
స్థిరాస్తి వివరణ: ఖమ్మం జిల్లా, ఖమ్మం అర్బన్ మండలం,